గ్రహస్థితి

కుజుడు— మేషంలో, శనికేతువులు— మీనంలో, రవి,బుధులు—కన్యలో,శుక్రుడు —తులలో, రాహువు—ధనుస్సులో, గురువు —మకరంలో చంద్రుడు— కర్కాటక సింహ, కన్య తులారాసులలో.

ఈ వారము వేరుశనగపప్పు, నూనెధరలు నిలచివుంటవి

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1పా)

ఈ వారం రవి బుధ, శని, కేతువులు అనుకూలురు గతవారం కంటె కొంత సేలుగా వుండొచ్చు ధైర్యసాహసాలు చూపిస్తేనే గాని పనులు జరుగవు చేసే ప్రయత్నాలలో డబ్బు ఖర్చు విపరీతంగా వుంటుంది. ఒక్కొక్కప్పుడు శత్రువులెవరో, మిత్రులెవరో తెలుసుకోవలసిన స్థితి కనపడుతుంది. అందరూ పైకి మంచిగానే వుంటారు. జాగ్రత్తగా ఆలోచించి కార్యక్రమాలు సరిచూచుకుంటూ ముందుకు పోవాలి మాటల తొందరలు ఒక్కొక్కప్పుడు ప్రమాదస్థాయికి తీసుకొని వెడతాయి కనక ప్రశాంతంగా వుండి సమయము చక్కబెట్టుకొనటం మీకే మంచిది. ఖర్చు బాగా తగ్గించుకుంటే సుఖపడతారు. ఆర్థిక పరిస్థితులు ఎక్కువవుతాయి. బుణాలు కూడా చేయవలసి వస్తుంది ప్రయాణాల్లో జాగ్రత్త లవసరం స్పెక్యులేషన్ సామాన్యం.

వృషభం

(కృత్తిక 234పా, రోహిణి, మృగశిర 1,2పా)

ఈ వారము గురువు మాత్రం అనుకూలం అన్ని రాజకీయ వ్యవహారాలు కొంత శ్రమ, ఖర్చుతో అనుకున్నట్లుగా నెమ్మదిగా నెరవేరుతవి వృత్తులలో ఆదాయాలు బాగానే వుంటవి సాంఘిక కళాసాహిత్య రంగాల్లో మీ ప్రాముఖ్యత బాగా పెరుగుతుంది. ఉద్యోగంలో అధికారవర్గం అండదండలు బాగానే వుంటవి ప్రయోజకరమైన పరిచయాలు ఏర్పడుతాయి సమయానికి ఏదోవిధంగా డబ్బు చేతికంది అవసరములు గడవిపోతూ వుంటవి కుటుంబంలో ఆరోగ్యాలు జాగ్రత్తగా చూచుకొనండి. బంధుమిత్రులతో కూడా జాగ్రత్తగా వ్యవహరిస్తూ పోవాలి. లాభప్రయాణాలు చేస్తారు. స్పెక్యులేషన్ సామాన్యం

మిథునం

(మృగశిర 34పా ఆర్ద్రపునర్వసు 123పా)

ఈ వారము బుధ, శుక్ర, కుజులు అనుకూలురు. మీరు చేయు కార్యక్రమాలు

తారాబలం-చంద్రబలం

సెప్టెంబరు 23వ తేదీ మొదలు, సెప్టెంబరు 29వ తేదీవరకు

కొంచెం శ్రమకరంగా వున్నా నెమ్మది మీద ఫలించగలవు. వృత్తి వ్యాపార ఉద్యోగాల్లో కూడా కొంచెం భారంగా వున్నా కొద్దిపాటి లాభాలు పొందగలరు. సంఘంలో పలుకుబడి గౌరవం ఏమాత్రం తగ్గవు. ప్రత్యక్షమైన యిబ్బందులు ఏమీ రావు. ఖర్చు బాగా పెరుగుతున్నందున మధ్యమధ్య కొంత అశాంతి వుంటుంది. సమయానికి ఎవరో ఒకరు వచ్చి అడ్డువడి అవసరములు తీరుస్తూ వుంటారు. రాజకీయాల జోలికి మాత్రం పోకండి. శ్రమతో కూడిన ప్రయాణాలుంటాయి. కుటుంబ ఆరోగ్యాల పట్ల కొంచెం శ్రద్ధ చూపండి. స్పెక్యులేషన్ సామాన్యం.

కర్కాటకం

(పునర్వసు 4పా, పుష్యమి, ఆశ్లేష)

ఈ వారము గురు, శుక్ర, రవి, రాహువులు అనుకూలురు. మీరు చేసే ప్రయత్నాలు బాగా అనుకూలిస్తాయి. రాజకీయ వ్యవహారాలు విజయవంతంగా సాగిపోతవి. పదవులు అధిష్ఠించి యోగిస్తున్నది. సంఘంలో గౌరవ మర్యాదలు బాగానే వుంటవి. ఆదరించే బంధుమిత్రులు దగ్గరకు చేరి సహాయాలు చేస్తారు. శుభపుణ్యకార్యాలోచనలుంటవి. మీ కార్యక్రమాలన్నీ కొంచెం శ్రమగానే వుంటవి. అయితే ప్రత్యక్షమైన యిబ్బందులు ఏవీ రావు. పెద్దల పరిచయాలు, ఆశీర్వాదాలు పొందగలరు. దూరప్రయాణాలు చేసి లాభం పొందగలరు. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

సింహం

(మఘ, పుబ్బ ,ఉత్తర 1పా)

ఈ వారము బుధ,శుక్ర, శని, కేతువులు అనుకూలురు. కార్యక్రమాలన్నీ కొంచెం శ్రమకరంగానూ ,డబ్బు ఖర్చుతోనూ వుంటవి. సంఘంలో గౌరవ మర్యాదలకు కొరత ఏమీ వుండదు. ఆదరించేవారు ఎదురుపడతారు. శత్రువర్గంను ఒక కంటితో కనిపెడుతూ వెళ కండి. అడపాదడపా బుణాలు కూడా చేయవలసి వస్తుంది. ప్రశాంతంగా వుండే కాలం మాత్రం కాదు. వృత్తి, ఉద్యోగాల్లో ధనాదాయం ఖర్చులకు సరిపోదు. దగ్గరకు వచ్చే వాళ్లను జాగ్రత్తగా కనిపెడుతూ మనలు కొనటం మీకే మంచిది. మాటల నేర్పుతో పనులు సాధించుకుంటూ పోవాలి. ప్రయాణాలు లాభిస్తవి. స్పెక్యులేషన్ సామాన్యం.

కన్య

(ఉత్తర 234పా, హస్త, చిత్త 1,2పా)

ఈ వారము గురు,శుక్ర, శనులు అనుకూలురు. మీ ధైర్యస్థైర్యాలు మీ మాటల నేర్పరితనంతో మీ కార్యక్రమాలన్నీ ధైర్యంతో ముందుకు నడిపించుకుంటూ పోగలుగుతారు. వృత్తి, వ్యాపార రంగాల్లో మంచి ప్రోత్సాహ వాతావరణం వుంటుంది. ఆర్థిక పరిస్థితి బాగానే వుంటుంది. కావలసిన ధన సహాయం బాగా లభ్యమవుతుంది. యుక్తి ప్రయుక్తులతో మాటల నేర్పుతో రాజకీయ వ్యవహారాలు మీకు అనుకూలంగా త్రిప్పుకొనగలుగుతారు. సంఘంలో గౌరవ మన్నలు, నేరుప్రతిష్ఠలు బాగానే వుంటవి. బంధుమిత్రుల సహాయాలు విరివిగా పొందగలుగుతారు. లాభప్రయాణాలు, పెద్దల పరిచయాలు వుంటవి. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

తుల

(చిత్త 34పా స్వాతి విశాఖ 1,23పా)

ఈ వారము బుధ, శుక్ర, రాహువులు అనుకూలురు. మీ కార్యక్రమాలన్నీ వారంభంలో కొంత వ్యతిరేకత కనుపించినా చివరకు అన్ని వ్యవహారాలు అనుకూలంగా నూరుతవి. ధైర్యసాహసాలతో ప్రత్యర్థులను ఎదుర్కొంటే జయం లభిస్తుంది. ఖర్చు కూడా బాగా పెరుగుతుంది. సంఘంలో గౌరవ మర్యాదలకు లోటుండదు. ఆదరించే వారు ఎదురుపడి సహాయాలు చేస్తారు. వ్యాపార, ఉద్యోగాలకు ఆదాయాలు సానుకూలంగానే వుంటూ వుంటవి. భాగస్వాములతో కలసి చేసే జాయింటు వ్యాపారాల్లో మాట నట్టింపులు రాకుండా గమనించుకుంటూ పోవాలి. దైవపుణ్యకార్యాలోచనలుంటవి. ప్రయాణాలు లాభిస్తవి. స్పెక్యులేషన్ సామాన్యం.

వృశ్చికం

(విశాఖ, 4పా, అనూరాధ జ్యేష్ఠ)

ఈ వారము రవి, బుధ, శుక్ర, కుజులు అనుకూలురు. మీ వృత్తి వ్యాపారాల్లో హడావిడితో పాటు ఆదాయం కూడా కొంతవరకు లభ్యమవుతుంది. స్థిరచరాస్తులకు సంబంధించిన వ్యవహారాలు ప్రస్తుతానికి పరిష్కారమయ్యే కాలం వచ్చింది. కొన్నికొన్ని వ్యవహారాల్లో మీ తాలూకు మనుష్యులు మిమ్ములను నమ్మించి మీకు వ్యతిరేకించవచ్చును. కొంచెం దూరపోలోచనలతో వ్యవహరించటం మంచిది. రాజకీయ వ్యవహారాలు కూడా కొంత అనుకూలంగా కనపడతాయి. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం కొంత పెరుగుతుంది. అధిక వ్యయం వుంటుంది. కొంచెం సహనంతో వుండవలసిన కాలం. ప్రయాణాలు లాభిస్తాయి. స్పెక్యులేషన్ సామాన్యం.

ధనుస్సు

(మూల పూర్వాషాడ, ఉత్తరాషాడ 1పా)

ఈ వారము గురు, రవి, బుధ, శుక్రులు అనుకూలురు. మీ వృత్తి, ఉద్యోగాలు కొంత భారంగా కనపడినా లాభపాటిగానే వుంటవి. చేసే ప్రయత్నాలు ఎక్కువ శ్రమలేకనే ఫలించగలవు. సంఘంలో పలుకుబడి బాగానే వుంటుంది. రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొని గౌరవ సన్మానాలు విరివిగా పొందగలరు. శుభకార్యాలు కలసివచ్చే కాలం. దైవకార్యాలకు విరివిగా ఖర్చుపెడతారు. ఖర్చు కూడా కొంచెం హెచ్చుస్థాయిలో వుంటుంది. అదుకునే వారు ఎప్పటికప్పుడు ప్రత్యక్షమై సహాయాలు చేస్తూ వుంటారు. లాభప్రయాణాలు, పెద్దల పరిచయాలు, సంఘ కార్యక్రమాల్లో పాల్గొనటం మొదలగునవి వుంటవి. స్పెక్యులేషన్ లాభిస్తుంది

మకరం

(ఉత్తరాషాడ 234పా, శ్రవణం, ధనిష్ఠ 12పా)

ఈ వారము శని, కేతువులు మాత్రం అనుకూలురు. గ్రహానుకూలత తక్కువయినప్పుడు కొంచెం సహనంతో వ్యవహరిస్తూ ముందుకు పోవాలి. ప్రయాణ తొందరలు, ఆర్థికంగా పడిదుడుకులు వుంటవి. అంటే అవసరానికి డబ్బు సర్దుబాటవటం చాలా కష్టంగా వుంటుంది. కార్యక్రమాలన్నీ నిలచిపోయే ప్రమాదాలున్నవి. రాజకీయాలు అంత సుముఖంగా వుండవు. మధ్యవర్తి తీర్పులకు దూరంగా వుంటం మీకే మంచిది. లేకపోతే నిందలపాలు కావలసి వస్తుంది. కుటుంబంలో మధ్యమధ్య ఆరోగ్యాలు తప్పవు. వ్యాపార ఉద్యోగాల ఆదాయాలు అంతగా తృప్తినివ్వవు. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాల్లో నూటనట్టింపులు రాకుండా చూచుకొనాలి. శ్రమతో కూడిన ప్రయాణాలున్నా ఎక్కువగా లాభించవు. స్పెక్యులేషన్ లాభించదు.

కుంభం

(ధనిష్ఠ 34పా, శతభిషం పూర్వాభాద్ర 1,2,3 పా)

ఈ వారము బుధ,శుక్ర, కుజ, రాహువులు అనుకూలురు. మీ వృత్తి, వ్యాపార ఉద్యోగ కార్యక్రమాలన్నీ సక్రమంగానే సాగిపోతూ వుంటవి. అధిక వ్యయం మాత్రం తప్పదు. ఆర్థిక ఎత్తిడులు వుంటూనే వుంటవి. కాని ప్రమాదాలుండవు. ప్రయాణాల్లో శ్రమను బాగానే వున్నా లాభిస్తుంది. వ్యాపారాల్లో అనుకూలమైన మార్పులు కొద్దిగా కనపడవచ్చు. సంతోషకరమైన వార్తలు వింటారు. మీ కృషికి మంచి ప్రోత్సాహముంటుంది. రాజకీయాలు మాత్రం అనుకూలంగా వుంటం చాలా కష్టం. దూరంగా వుండి పర్యవేక్షణ చేయుటే ప్రస్తుతానికి మంచిది. స్పెక్యులేషన్ సామాన్యం.

మీనం

(పూర్వాభాద్ర 4పా, ఉత్తరాభాద్ర రేవతి)

ఈ వారము గురు, శుక్రులు అనుకూలురు. ప్రయాణ తొందరలు బాగా వున్నా లాభిస్తవి. ఆదుకునే వారు వచ్చి సహాయాలు చేస్తారు. సాంఘిక, రాజకీయ రంగాల్లో మీ పేరు ప్రతిష్ఠలు బాగా పెల్లడవుతవి. గౌరవ సన్మానాలు పొందగలరు. వ్యాపార ఉద్యోగాల్లో ఆదాయాలు గత వారం కంటె మెరుగ్గా వుంటవి. శుభకార్యాలోచనలు చేస్తారు. పెద్దల పరిచయాలు, సహాయాలు బాగా పొందగలుగుతారు. కుటుంబ సుఖ సంతోషాలతో హాయిగా కాలక్షేపం చేయగలుగుతారు. ఆరోగ్యాలు జాగ్రత్తగా చూచుకుంటూ వుండాలి. నిర్లక్ష్యం ఎంతమాత్రం పనికిరాదు. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

—శ్రీ యలంరాజు గోపాలకృష్ణమూర్తి



తూర్పు తెల్లవారుతోంది. బాలసూర్యుని అరుణారుణ కిరణాలు దశ దిశలను ధవళ కాంతులతో నింపుతున్నాయి. కోడికూతలు నన్నగిలి పక్షుల కిలకిలారవాలు చెవులకింపుగా వినిపిస్తున్నాయి. "ఆనందోద్యానం" లోనిఅరటి తోటల బోదెలలో నీళ్లు జరజర సాగిపోతుంటే వాటిపై బడిన సూర్యకాంతులు పాదరసంలా తళతళ మీను తున్నాయి. తోటమధ్యలోని మామిడి చెట్టు గుబురుల్లోంచి కోకిల కూత సాగుతోంది. పవిత్ర గౌతమీ తీరంలో బయలుదేరిన పిల్లగాలులు రాజమహేంద్రవరాన్ని పులకింపజేసి నగరానికి చివరలోవున్న ఆ ఉద్యానవనంలోని లతలకు, చెట్లు చివరి కొమ్మలకు గిలిగింతలు పెడుతున్నాయి. ఆ వనమధ్యలో వున్న మంగళ వేదిక పయి మామిడితోరణాలు గాలికిఅల్లల్లాడుతున్నాయి. నెమ్మది నెమ్మదిగా నాదస్వరపు మంగళ స్వరాలు పరిసర వాతావరణమంతా నిండుతున్నాయి. వేదికకి దిగువభాగంలో కుర్చీలు మీద పురప్రముఖులు, అధికారులు ఎందరో ఆసీనులయి వున్నారు. ఎవరి యిష్టాగోష్ఠిలో వారున్నా సమయానికి వేదిక మీద నిలబడ్డ వధూవరులిరువురినైపు అందరి దృష్టులు మరలాయి. ఉభయులు ఒకరి మెడలో ఒకరు పూలమాలలు వేసుకున్నారు. బ్రహ్మసమాజ పద్ధతిని వివాహం నడిపే ఆచార్యుడు తారకం గారు వారిచేత ప్రమాణాలు చేయించారు. ఏకేశ్వరోపాసనని ప్రబోధించారు. ఆ వివాహ పద్ధతి అక్కడ చేరిన వారిలో కొందరికివింతగా కనిపించినా, అనేకులకు అదే యీకాలానికి అనుగుణ మయినదని అనిపించక పోలేదు. వధూవరులిద్దరూ వేదిక ముందుకు వచ్చి నిలబడగానే పెద్దలందరూ అక్షతలు చల్లారు. అనంతరం వారిద్దరూ మెట్లు దిగి ఏభయి ఏళ్లకు లోపుగా వున్న ఒక స్త్రీకి నమస్కరించారు. ఆ యిల్లాలు ఆనందబాష్పాలు నిండిన నేత్రాలతో "కలకాలం సుఖసంతోషాలతో వర్ధిల్ల"మని ఆశీర్వదించింది.అక్కడ కొందరి గుసగుసలవల్ల ఆవిడ ఆ పెండ్లికుమారుని తల్లిఅని అందరికీ తెలిసింది. వధూవరులు నెమ్మదిగా పెద్దలందరూ కూచున్న చోటికి వచ్చి ఒక్కొక్కరికీ నమస్కరిస్తూ వారిఆశీర్వాదాలు ,అభినందనలు అందుకుంటూ ముందుకు సాగుతున్నారు. బాగా పరిచితులైన వారితో కరచాలనం చేస్తూ, చిరునవ్వుతో అభినందనలు అందుకుంటూ ముందుకు నడుస్తున్న పెళ్లికొడుకు రవికాంత్‌తన ప్రాణమిత్రుడయిన చంద్రమోహన్ కన్పించడంతో గాడాలింగనం చేసుకున్నాడు.

ఆ సమయంలో చంద్రమోహన్‌నిచూసిన పెళ్లికూతురు కమల స్తంభించిపోయి నిలబడింది. ఆమె శరీరమంతా కంపించింది. కాళ్లల్లో ఒణుకు పట్టుకుంది, గుండెలో దడ పుట్టింది. పులిని చూసిన లేకపిల్లలా ఆమె బెదిరిపోయింది. ఆమెకు నుడిగాలిలో ఎండుటాకులా తల గిర్రున తిరుగుతున్నట్లు పించింది, కళ్లల్లో నీళ్లుకమ్మినాయి—పాదాల కింద భూమి కదలినట్లనిపించింది. రెండు రెండు మూడు క్షణాలపాటు ఆదే స్థితిలో అయోమయంగా నిలబడిపోయింది.

అప్పటికి రవికాంత్ భార్యనైవు తిరిగాడు. చంద్రమోహన్‌కి నమస్కరిస్తున్న కమల కన్నులు భర్తనైవు తిరిగాయి. అతని ముఖం ఎప్పటిలాగే నిర్మలంగా వుంది. ఆ కళ్లల్లో మర్మేమీ కనిపించలేదు. తనమీది అనురాగమే ఆ విశాల నీలి నయనాలలో గోచరించింది. అప్పటికామె గుండె కుదుటపడింది. తడబడుతున్న అడుగులతో భర్తను అనుసరిస్తున్న కమలను చూసి "దీర్ఘసుమంగళీ భవ" అని చంద్రమోహన్ ఆశీర్వదించాడు. ఆ ఆశీస్సులో కమలకు అభయం ధ్వనించింది. ఆమె గుండె తేలిక పడింది. ఆమె ముఖంమీంచి విషాద రేఖ వైదొలగింది.

వచ్చిన పెద్దలందరూ శరణాలయాధికారిణి అరుణాదేవిగారిని అభినందించి సెలవు తీసుకుంటున్నారు. ఆమె పెళ్లికి వచ్చిన వారందరికీ తాంబూలఫలపుష్పాదులు అందినదీ లేనిదీ వాకబుచేస్తూ, వారి యోగక్షేమ మడుగుతూ, వారి అభినందనలను నమస్కారాలతో అందుకుని.....

వధూవరులిద్దరినీ తీసుకుని పెండ్లికుమారుని తల్లి కనకమ్మగారి దగ్గరకు వచ్చి—

"అమ్మా! ఈ క్షణం వరకూ కమల బాధ్యత మేము వహించాం. ఇకనుంచి మా అమ్మాయికి అత్తగారయినా, తల్లి అయినా మీరే! మాకమల చాలా అదృష్టవంతురాలు! మీవంటి విశాలహృదయంకలవారి కోడలు కావడం కంటే అదృష్టమేమున్నది! ఎన్ని కష్టాలు పడినప్పటికీ యీనాటి వరకు తన సుగుణ సంపదతో వినయప్రపత్తితో యీ శరణాలయంలో ప్రతి ఒక్కరికీ తలలో నాలుకలా వుంటూ వచ్చింది. ఈ నాడు మీయింటి కోడలుగా వస్తోంది. విధి వక్రించి అనాథ అయినా సర్వేశ్వరుడు దయ చూడ్డంవల్ల, మహాపురుషుడు కందుకూరి వారి చలవవల్ల యీ సౌభాగ్యానికి నోచుకుంది. ఎంతతెలివయినదో, అంత అభిమానం కలది. మీమనసు ఎరిగి ప్రవర్తించడంలో ఎప్పుడయినా పొరపాటు వచ్చినా, కన్నబిడ్డలా చూసుకుంటూ, అనుభవాన్ని కాచివడబోసినవాళ్లు వున్నారు. మీ జీవితం నుంచి నేర్చుకోవలసింది మా కెంతో వుంటుంది అని, అరుణాదేవి మనసంగా వుండిపోయింది.

"నా జీవితం నుంచి ఒకరు నేర్చుకోవలసిందేమీ లేదు గాని....మిమ్మల్ని చూసినప్పుడే, అరుణాదేవిగారు ఎందుకో మీ ఎదుటగూచున్న కొంతసేపు నా జీవిత కథ చెప్పుకోవా, అనిపించింది—కాని పెద్ద చదువులు చదివి యింతలేసి ఉద్యోగాలు చేస్తున్నవారు, తీరిగ్గా కూచుని నాలాటి సామాన్యులకథ వినడానికి, కుతూహలపడతారా అని సందేహించాను. మీ అంతట మీరే అడగడం నాకు నిజంచెప్పొద్దూ. ఒక వరంలా అనిపించింది.....

మీకెక్కడంబా విసుగనిపించినా, బాధ కలిగించినా, నాకథ ఆపు చేస్తాను అని కుర్చీలో నెక్కివాలి విశ్రాంతిగా కూచుంది కనకమ్మగారు. .....

"ఏమీ అనుకోను, మీరు చెప్పదలచిందంతా చెప్పండి—ఏ విషయమూ దాచవలసిన అవసరం లేదు. ఆప్రంతో చెప్పుకున్నట్టే చెప్పండి—అసలు యిలాటి విషయాలన్నీ వివరంగా ముందే కనుక్కుంటూ వుంటాను అది నా అలవాటు.

మిమ్మల్ని చూడగానే మీమొఖంలో వున్న ఆ అంశ ఏదోటో గాని—అలా పవిత్రతతో తేజరిల్లే మిమ్మల్ని చూడగానే, మీ గురించి యితరత్రా వినగానే—నేను ముందుగా అడిగి తెలుసుకోవాలన్న ప్రయత్నం విరమించుకున్నాను. అందుచేతనే, మరో ఆలోచన లేకుండా. నేను వెంటనే మీ అబ్బాయితో కమల వివాహం జరిపించడానికి ఏర్పాట్లు చేసేశాను. ఇప్పుడు మీకీ శ్రమకలిగించేదిన్నా కాదు. కా.....వాలోక జ్ఞానాన్ని పెంపొందించుకుందామనే ఉద్దేశంతో మిమ్మల్ని రప్పించాను అని.

మౌరిసే ఆవిడ కళ్లల్లోకి చూస్తూ కూచుంది. కనకమ్మగారు పైట దెంగుదిండుగా కప్పుకుని, కుర్చీలో ముందుకు వాలి.....

"ఈ కథ...అవును కదే....ఉ?..." అని చిన్నగా నవ్వుకుని...

"ఈ కథ ప్రారంభించాలంటే మాతాత గారితో ప్రారంభించాలి. ఆయనపేరు బాపన్న సిద్ధాంతిగారు. వసిష్ఠ ఒడ్డునవున్న సిద్ధాంతం వారి జన్మభూమి. ఆయన కుంభవృష్టి పడుతున్నా గోదావరి స్నానం మానేవారు కారు. అరుణోదయానికల్లా సంధ్యవార్చి, తిరిగివస్తూ ఒకసారి పొలం వెళ్లి అక్కడ చేలు చూసుకుని, దగ్గిరుండి పాలుపిలికించి, కూరాగ రాపట్టించుకుని పెద్దపాలేరు వెంకన్న కూడా వస్తూంటే యింటికి వచ్చేవారు. ఇల్లు చేరుతూనే దేవుడి గదిలో లేడిచర్మంపై చిత్రానమీద పద్మాసనం వేసుకుని అనుష్ఠానానికి కూచ్చుంటే ఆయన లేచేవరికి, ఒక జాము అయ్యేది.

"మావాయనమ్మగారు ఆయనకంటే, ఒక ఘడియ ముందే లేచి కాలకృత్యాలుతీర్చుకుని, స్నానం చేసి, పసుపురాసినముక్కంమీద ఎర్రటి కుంకుమ బొట్టుతో, భర్తపాదాలకు నమస్కరించి, ఆయన్ని విడ లేపేది. ఆవిడ నమస్కారాన్ని పూర్తి చేసుకుని చల్ల విరిబేరికి పొలం నుంచి పాలకావడి లేచేది. పాలన్నీ కుండలో పోసి, దాలిమీద పెట్టి, పనిపాలు లన్నిటికి దిగే ముందు, నుడేలో వున్న పెద్ద పురం ఎర్రపట్టు చీర కట్టుకుని, ఆకు పచ్చ రవిక తొడుక్కుని గౌరీదేవిలా దేవుడి గదిలో దేవతార్చనకు అవసరమయినంతసేపుగ్రి అంతా సర్దేది.

"ముక్కున అడ్డ బాసతో, ముప్పయిఅడ్డాణంతో, అందెలు కడియాలు నిండినకాళ్లతో, కట్టకాసుల పేరువేసుకొని, కంఠెపెట్టుకుని, వాలుగు పేటల చంద్రహారం, దాని వెనక నగదాలతావళం, శంఖాలదండ, అన్నటివిమించి నేలివిమి కాంతులేవో అరచేయంత మంగళ సూత్రాలతో ఆవిడ ఆ యింట్లో తిరుగాడుతూవుంటే సాక్షాత్ పార్వతీదేవి నట్టింట తిరుగుతున్నట్లే వుండేది. ఇంటికి వచ్చిపోయే బంధువులకంటే తెలిసిఅభ్యాగతుల సంధి అధికంగానే వున్నా ఆవిడ ఎప్పుడూ విసుగు విరామం లేకుండా వారిసేవ చేయడమే ఆనందంగా భావించేది. వాన్నగారు అంటుండేవారు

'వండనలయదు వేపురు వచ్చలేని
అన్న పూర్ణకు నుద్ది యవునతని గృహిణి''

అని అల్లసాని పెద్దన గారికి కూడా మాఅమ్మగారి వంటి అమ్మగారే వుండి వుండాలి" అని.....

"ఆవిడ జీవితాంతం, అయిల్లు అన్నపూర్ణ సత్రంలాగానే సాగిపోయింది. ఆవిడ అన్న దానాన్ని గురించిన కథలూ, గాథలూ ఎన్నో చెబుతూంటారు ఆ గ్రామస్థులు. మా తాతగారు జ్యోతిష్యంలో చాలా సుటికులు. ఆ చుటు ప్రక్కల ఎక్కడ తోరణంకట్టాలన్నా ఆయన ముహూర్తం పెట్టాల్సిందే. అందువలనే ఆయన్ని సిద్ధాంతం సిద్ధాంతిగారు అనడంతప్ప ఆయన పేరు చాలామందికి తెలీదు. ఉళ్లో అందరూ వయస్సునుబట్టి తాతగారనీ బాబయ్యగారనీ, మావగారనీ, బావగారనీ పిలిచేవారే తప్ప కులంపట్టి ంపులుండేవికావు. మా యింట్లో ఏ శుభకార్యం జరిగినా పెద్దకాపులంటేనించి, రెడ్లయిళ్లవింటి సాముగ్రి అంతా కావిళ్లలో దిగేదట. మునసబుగారు స్వయంగా దగ్గరుండి పళ్యాకులవందిరి వేలుంచార్పించేవట.

"తాతగారు యింటి పనులలో పాట్లు పొలం పన్లు చూడ్డానికి పెద్ద కొడుకుని, యింటి దగ్గ వుంచి కొడ్డిగా కావ్యాలు చదివించి నిత్యనైమిత్తికాల కవసరమయిన స్మార్తం స్వయంగానే చెప్పారుట. మావాన్నగారు రెండవ కొడుకు. అప్పటికి దగ్గరలోనే హైస్కూలు వున్నందువల్ల ఫయినల్ దాకా చెప్పించమనిపిద్దామనుకున్నారు. కాని మనుసబుగారు, పెద్దరెడ్డి వట్టు బట్టడంవల్ల కాలేజీ చదువులో రాజమహేంద్రవరంపంపించారు. ఆ తరవాత పెద్ద చదువులికి విదేశాలు పంపమన్నారు. కాని సముద్ర ప్రయాణం తాతగారికి కిట కపోతే, గాంధిగారి ఉద్యమత వాన్నగారిని ఆకర్షించింది.

"అప్పటికే ప్రకాశంపంతులుగారు, పట్టాభి రామయ్యగారు, కొండా వెంకటప్పయ్యగారు ఆంధ్రదేశాన్నిజాతీయఉద్యమంలోకి మరలిస్తున్నారు. వీరేశలింగంగారి సంస్కరణ ఉద్యమం, ఉన్నత దంపతులలాటి అనుచరులవల్ల బాగా వేళ్లుపాతుకుంటోంది. ఇటు జాతీయఉద్యమం—అటు సంఘసంస్కరణ వాన్నగారివి బాగా కదిలించాయి.

"ఈ శరణాలయం నిర్వహిస్తున్న మీరు దీన్ని స్థాపించిన పంతులుగారి స్వీయ చరిత్ర చదివే వుంటారు అప్పట్లో యీ సమాజంలో స్త్రీలపట్ల, ముఖ్యంగావితంతువులఆగాట్లు తలచుకుంటేనే యీనాటికి ఒళ్లు గగుర్పొడుస్తుంది— అలాటిది—ఆ రోజుల్లో—ఏది? కొన్ని దశాబ్దాల క్రితం—పరమభాంధవులు ఏ సంస్కరణ నన్నా బహిరంగంగా, తీవ్రంగా ప్రతిఘటించే రోజుల్లో మా వాన్నగారు వితంతువును వివాహం చేసుకున్నారు" అని. అన్నారు.

[కథనం]

V.V.D
కొబ్బరి నూనె
శుచికరమైన, పుష్టికరమైన ఆహారమును తయారు చేయుటకు అనువైనది. జుట్టు ఒత్తుగా, పెద్దగా ఎదుగుటకు తోడ్పడును. శుద్ధమైనది. ఆరోగ్యకరమైనది, అనేక సంవత్సరములుగ పేరుపొందినది. సీలరమైన ప్యాకింగులలో అమ్మబడును.
తయారుచేసినవారు:
V.V. ధనుష్కోడి నాడార్ అండ్ సన్స్ తూత్తుకుడి.

విజయ్
ఎమ్.ఎఫ్. ఎరువులకు క్రొత్తపేరు
అధిక లాభాలకు పెట్టింది పేరు "విజయ్"
మీకు మంచి లాభాలను చేకూర్చి
మీ మన్నలను పొందిన ఎమ్.ఎఫ్ ఎరువులు
కావలసివచ్చినప్పుడల్లా,
"విజయ్" కావాలని అడగండి.
పొలానికి బలం—రైతుకు లాభం
"విజయ్" అని గుర్తుంచుకోండి.
తయారుచేయువారు:
మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
మణలి, మద్రాసు-600068
పంపిణీదారులు:
పావాలెస్ & కంపెనీ లిమిటెడ్
ఆంధ్రప్రదేశ్ కో ఆపరేటివ్
మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్
కనక వర్షాన్ని కురిపించేది
విజయ్
VIJAY
MADRAS FERTILIZERS
NCH-HR-112 Ta